

పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న శ్రీనివాస్‌రెడ్డి

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

కొత్తగూడ, అక్టోబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఓడీసీఎంఎస్ వైస్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎంచగూడెం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు నరేశ్, రాజు, వీ కొమురయ్య, పీ ప్రభాకర్, రాములు, శంకర్, ఎడమ అనిల్ పార్టీలో చేరారు. వారికి ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. గ్రామానికి సీనియర్ నాయకులు బండి కుమరా, సర్పంచ్ పుల్సం నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను అశోక్, ఎంపీటీసీ లింగన్న, బీసీసెల్ మండలాధ్యక్షుడు యాకయ్య, మండల నాయకులు రంజిత్, ఆర్ అనిల్‌రెడ్డి, సతీశ్, రాజు, కుమార్, కుమార్, రాజు, రవీందర్, ఐల్లయ్య పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి



మాట్లాడుతున్న యాదగిరి రావు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డీ యాదగిరిరావు అన్నారు. గురువారం పట్టణ శివారు బేతోలులో బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు మైనార్టీల సంక్షేమం కోసం పట్టించు కోలేదన్నారు. సీఎం కేసీఆర్ బీసీ బంధు, మైనార్టీ బంధును అందించి వారిని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు భూక్యా రాంజీ నాయక్, షేక్ యూసుఫ్, ఖాదర్ బాబా, సంతోష్, వేణు, ఇమ్రాన్, మధుకర్, జావిద్, వెంకన్న, సీతరాం, పాసా, జానీ పాల్గొన్నారు.

## ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం..



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19 : బహుజనులు ఐక్యతతోనే తమ సమస్యలు పరిష్కరించ బడుతాయని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కే ఎల్లయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నవంబర్ 5న నిర్వహించనున్న మాదిగల యుద్ధబేరి బహిరంగ సభ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పందుల సంజీవ, పుధా, రాధ, సతీశ్, పులి శ్రీను, సురేశ్, జయరాజు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి మద్యానపు రజిని, భర్త: వెంకన్న నివాసం: గ్రామము: కురవి, మండలం కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 12059/2022, తేది: 07-09-2022, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్థి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామ పంచాయితి పరిధిలోని డోర్ నెం. 5-83/1 (Part), విస్తీర్ణము: 185.00 చ.గ.లు సమము 154.68 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: గ్రామ పంచాయితి రోడ్డు, పడమర: దుస్స శశిరేఖ గృహము, వీరన్న గృహము మరియు అమ్మినవారి గృహము, ఉత్తరం: మద్యానపు రాజేష్ గృహము, దక్షిణం: చిలువేరు లచ్చమ్మ గృహము.

తేది: 19-10-2023,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.


# నగదు అక్రమ తరలింపుపై పకడ్బందీగా నిఘా పెట్టాలి

**ఎస్పీ సంగ్రాం సింగ్ జీ పాటిల్**

మహబూబాబాద్, అక్టోబర్ 19 : ఎన్నికల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో నగదు అక్రమ తరలింపుపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశించారు. గురువారం గార్ల, బయ్యారం, మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బందికి నిర్వహించే విధులను ఆరా తీశారు. ఎన్నికల కోడ్ తర్వాత ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇప్పటి వరకు సీజ్ చేసిన నగదు, లిక్కర్, బైండోవర్ కేసుల వివరాలను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధుల వివరాలు, గతంలో ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాల్లో అయిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బులు పంచితే వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీజ్ చేసి గ్రీవెన్స్‌కు కమిటీకి అప్పగించాలని సూచించారు. అక్రమంగా రవాణా అవుతున్న లిక్కర్‌ను సైతం సీజ్ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, గొడవలను సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. ఎస్సైలు రోజు గ్రామాలను సందర్శించి, ముందస్తు సమాచారం తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులపై నిఘా ఉంచాలని, బెల్ట్ షాపులను నిర్వహించకుండా పూర్తి అడ్డుకట్ట వేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి పోలింగ్‌స్టేషన్ సందర్శిస్తూ, ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాన్ని సమీపించే దారులను నిత్యం పరిశీలించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్భందీగా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.



సీఐతో మాట్లాడుతున్న ఎస్పీ

# నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

- జేడీఎం మల్లేశం
- పత్తి కొనుగోళ్లపై 11 జిల్లాల మార్కెట్ అధికారులకు శిక్షణ

కేసముద్రం, అక్టోబర్ 19 : రైతులు తేమ, చెత్త, గుడ్డి పత్తి లేని నాణ్యమైన పత్తిని విక్రయానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని జేడీఎం మల్లేశం అన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలోని మార్కెట్ అధికారులకు గురువారం మార్కెట్‌లో పత్తి కొనుగోళ్ల, సీసీఐ నూతన సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు బ్యాంక్‌కు ఆధార్ కార్డు అనుసందానం చేసుకున్న ఖాతాను ఇవ్వాలని సూచించారు. పత్తి నాణ్యత శాతం 8 ఉన్నట్లయితే క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 7020 మద్దతు ధర అందిస్తామని తెలిపారు. గ్రేడ్‌ల వారీగా పత్తి 8 శాతం నుంచి 12 శాతం వరకు తేమ ఉన్నట్లయితేనే కొనుగోలు చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గిపోవడంతో పత్తి ధర తగ్గుతుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో డీడీఎం రాజు, డీఎంవోలు ప్రసాద్‌రావు, సబిత, అలీం, సుచిత్ర, సంతోష్, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, మార్కెట్ సూపర్ వైజర్ రాజేందర్ తదితరులు ఉన్నారు.



ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇస్తున్న అధికారులు

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కేసముద్రం, అక్టోబర్ 19: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై కోగిల తిరుపతి అన్నారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని పద్మశాలీ భవనంలో పద్మశాలీ ప్రతిభా అవార్డులను.. చదువులో రాణించిన వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే పేదరికాన్ని జయించవచ్చని సూచించారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని, తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఎంఎస్ మెడికల్ సీటు పొందిన దేవులపల్లి హర్షితను అభినందించారు. బీటెక్, డిగ్రీ, ఇంటర్ మీడియట్, 10వ తరగతి పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సామల నర్సయ్య, మామిడాల శ్రీనివాస్, సమ్మయ్య, కిరణ్, రమేశ్, రంజిత ఉన్నారు.



హర్షితను అభినందిస్తున్న ఎస్సై తిరుపతి, పద్మశాలీ సంఘం నాయకులు

# హ్యాట్రిక్ సాధిస్తేనే మరింత అభివృద్ధి



ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి, అక్టోబర్ 19 : బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధి దిశగా పయనిస్తాయని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నేరడ గ్రామంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపును కాంక్షిస్తూ సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవి, సర్పంచ్ గుండోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం తొమ్మిదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను, గ్రామంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సుపరిపాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మనందరికీ అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే రెడ్యానాయక్ అనేది ప్రజలు మరిచిపోవద్దన్నారు. ఎన్నికల సమయంలోనే వచ్చే నాయకులను వ్యతిరేకించాలన్నారు. గ్రామాలకు ప్రత్యేక నిధులు ఇచ్చి వాటిని పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దిన విషయాన్ని ప్రజలంతా మరిచిపోవద్దన్నారు. ఎవరైనా ఓటు కోసం వస్తే వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమైనా చేశారా అని ప్రశ్నించాలన్నారు. తెలంగాణ రాకుంటే మన పరిస్థితి ఏమిటో ప్రజలు ఆలోచించాలన్నారు. వచ్చే నెల 30న నిర్వహించే ఎన్నికలతోనే మన భవితవ్యం ముడిపడి ఉందన్నారు. ఉపసర్పంచ్ హేమంత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మధు, సందీప్, నీలం నాగరాజు, కృష్ణారెడ్డి, రవీందర్, రమేశ్, నాగరాజు, లింగన్న, మహేశ్, రాజు, ఉపేందర్, కాంతయ్య, కృష్ణ, సతీశ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **JATOTHU PULSINGH, S/O. ALU,** Resident of H.No. 5-82/1, Chinnavangara, Thorrur Village and Mandal of Thorrur Mahabubabad Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

గ్రామ పంచాయితీ చిన్నవంగర, మండలం మరియు మండల పరిషత్తు పెద్దవంగర, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల చిన్నవంగర గ్రామములోని సర్వే నెం. 437/3 మింజుంలే లోని ఖాళీ స్థలం విస్తీర్ణం: 1210.00 చ.గ.లు సమము 1011.71 చ.మీ.లు సదరు స్థలములో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. (సమీప ఇంటి నెం. 5-82/1), హద్దులు: తూర్పు: తిరుమలగిరి టూ తొర్రూరు R&B రోడ్డు, పడమర: J. పూల్ సింగ్ గారి వ్యవసాయ భూమి, ఉత్తరం: J. పూల్ సింగ్ గారి వ్యవసాయ భూమి, దక్షిణం: J. పూల్ సింగ్ గారి వ్యవసాయ భూమి.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **VARAYOGULA @ THIRUNAGAR UJWALA, S/O. UPENDRASWAMY,** Resident of H.No. 16-10-1064, Shiva Nagar Village and Mandal of Warangal. Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల తొర్రూరు పట్టణములోని ఖాళీ స్థల సర్వే నెం. 229 మింజుంలే ఖాళీ స్థల విస్తీర్ణం: 240.00 చ.గ.లు, సమము 200.67 చ.మీ.లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. సమీప డోర్ నెం. 22-1, హద్దులు: తూర్పు: 12 ఫీట్ల వైడ్ ప్రపోజుడు రోడ్డు, పడమర: 12 ఫీట్ల వైడ్ ప్రపోజుడు రోడ్డు, ఉత్తరం: మంగళపెల్లి వీరయ్య గారి స్థలము, దక్షిణం: తిరునగిరి విద్యాసాగర్ గారి స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **MARAPELLI SUBHADRA, W/O. VENKANNA,** Resident of H.No. C-91, Beerishetti Gudem Village and Mandal of Danthalapalle Mahabubabad Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

గ్రామ పంచాయితీ బీరిశెట్టిగూడెం (దాట్ల), మండలం, మండల పరిషత్తు దంతాలపల్లి, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల బీరిశెట్టిగూడెం (దాట్ల) గ్రామములోని గ్రామ పంచాయితీ డోర్ నెం. 2-36 (Assessment No. 213) గా గల RCC కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం: 366.66 చ.ఫీట్లు గృహముతో సహా స్థల విస్తీర్ణం: 133.33 చ.గ.లు సమము 111.48 చ.మీ.లు, Location Beerishettigudem (Datla). హద్దులు: తూర్పు: దాత స్థలము, పడమర: వెంకట్ రెడ్డి గారి గృహము, ఉత్తరం: గ్రామ పంచాయితీ రోడ్డు, దక్షిణం: K. మురళీ గారి గృహము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117